WWW.TELUGUJYOTHIDAILY. IN
www.epaperteluguјyothidaily. in
PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 54 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | మంగళవారం30 జూన్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## 12 ఏళ్లలో తెలంగాణకు రూ.వేల కోట్ల నిధులు



- బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు కుటుంబపాలన, అవినీతిని ప్రోత్సహిస్తున్నాయి
- కుటుంబ అభివృద్ధి కోసమే బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు పని చేశాయి
- పుష్కరకాలంగా మోదీ సర్కార్ రూ.వేల కోట్ల నిధులు ఇచ్చింది
- మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి
- తెలంగాణ ప్రభుత్వంపై బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్

హైదరాబాద్

12 ఏళ్ల పాలనలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేసిన ఘనత మోదీ సర్కార్‌కే దక్కుతుందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. వరంగల్ బల్దియా సహా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ తెలంగాణలో కాషాయ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి రూ.వేల కోట్లు ఇచ్చిన ఘనత మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానిదేనని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్?లు స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ హయాంలో కుటుంబ పాలన, అవినీతి తప్ప తెలంగాణ అభివృద్ధిని విస్మరించారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ విమర్శించారు. హనుమకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బీజేపీ బూత్ అధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమానికి కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు - మిగతా3లో

# ఉద్యోగులకు తీపి కబురు

- ఉద్యోగులకు రూ. 2 వేల కోట్ల బకాయిలను తాజాగా విడుదల
- ఇటీవల ఉద్యోగుల కోసం ప్రమాద జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.
- ఈ పథకం అమలు కోసం 14 ప్రముఖ బ్యాంకులు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం
- తెలంగాణలో ఉద్యోగుల ఆరోగ్య పథకం జులై 15 నుండి అధికారికంగా ప్రారంభం కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం



హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం వరుసగా గుడ్ న్యూస్ లు చెబుతోంది. ఇటీవల ఉద్యోగుల కోసం ప్రమాద జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ పథకం అమలు కోసం 14 ప్రముఖ బ్యాంకులు రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. అలాగే తెలంగాణలో ఉద్యోగుల ఆరోగ్య పథకం జులై 15 నుండి అధికారికంగా ప్రారంభం కానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం - మిగతా3లో



## ఎన్నికలు జరిపే దేశాల్లో భారతదేశానికి ఒక మంచి గుర్తింపు

- పారదర్శక ఎన్నికల ప్రక్రియల్లో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహిస్తోందని వ్యాఖ్యానించిన సీఈసీ జ్ఞానేశ్ కమార్
- ప్రజాస్వామ్యానికి వారే మూల స్తంభాలు
- ఈ పనులన్నింటినీ రాజకీయ పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు కూడా స్వయంగా చూసి తనిఖీ చేసుకోవచ్చు

## రాజ్యసభ ప్రతిపక్ష నేతగా మరోసారి మల్లికార్జున ఖర్గే



- ఖర్గేను ప్రతిపక్ష నేతగా గుర్తించిన రాజ్యసభ ఛైర్మన్
- ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాజ్యసభకు ఎన్నికైన ఖర్గే
- రాజ్యసభ సభ్యునిగా ప్రమాణం చేసిన మల్లికార్జున ఖర్గే
- ఈనెల 26నుంచి అమల్లోకి రానున్న ఖర్గే నియామకం

## రాష్ట్రంలో పోలిస్‌శాఖలో భారీగా బదిలీలు



- 36 మంది డీఎస్పీల బదిలీ..
- ఇంటెలిజెన్స్ ఎస్పీగా ఇక్బాల్..!
- డీజీపీ సీవీ ఆనంద్ ఉత్తర్వులు
- గత కొంతకాలంగా ఎలాంటి పోస్టింగ్స్ లేక హెడ్‌క్వార్టర్స్‌లో వెయిటింగ్‌లో ఉన్న 28 మంది సివిల్ డీఎస్పీ అధికారులకు కొత్త స్థానాలను కేటాయింపు



## అమర్‌నాథ్ యాత్రకు శ్రీకారం..

- పవిత్ర గుహలో ప్రథమ పూజ.. ఈసారి హెలికాప్టర్లు బంద్
- పూజలో పాల్గొన్న జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా
- జులై 3 నుంచి ఆగస్టు 28 వరకు 57 రోజుల పాటు కొనసాగనున్న యాత్ర
- ఈ ఏడాది బేస్ క్యాంపుల నుంచి హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉండవని ప్రకటన
- యాత్ర భద్రత, ఏర్పాట్లపై లెఫ్టినెంట్ గవర్నర్ భక్తులకు భరోసా

# నేటి నుంచి రైతుభరోసా నిధుల విడుదల



- తొలివిడతలో 41.37 లక్షల మంది అన్నదాతలకు లబ్ధి
- నేటి నుంచి రైతుభరోసా నిధుల విడుదల చేస్తామన్న మంత్రి తుమ్మల
- నేడు 2 ఎకరాల వరకు రైతుభరోసా నిధుల జమ
- మిగతావారికి దశలవారీగా విడుదల చేస్తామన్న మంత్రి

హైదరాబాద్

రైతుభరోసా నిధుల విడుదలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక ప్రకటన చేశారు. రేపటి నుంచి రైతుల ఖాతాల్లో నిధుల జమ చేస్తామని తెలిపారు. అర్హులైన అన్నదాతలకు పెట్టుబడి సాయంగా దశలవారీగా నిధులు విడుదల చేస్తామని చెప్పారు. మొత్తంగా 10 రోజుల్లో అందరికీ నిధులు జమచేస్తామన్నారు. రైతుభరోసా నిధుల విడుదల కోసం ఖమ్మం జిల్లా మధిరలో 'రైతు ఆశీర్వద సభ'ను నిర్వహించాలని ప్రభుత్వం తొలుత భావించింది. తొలి విడత నిధులు జమచేయాలని ప్లాన్? చేసింది. అయితే ఖమ్మంలో నిన్న (ఆదివారం) కురిసిన భారీ వర్షానికి ఇవాళ ఏర్పాటుచేయాలని భావించిన రైతు మేళా, రేపటి (మంగళవారం) కార్యక్రమం కోసం ఏర్పాటుచేసిన సభా ప్రాంగణం వద్ద ఇబ్బందులు తలెత్తాయి. దీంతో రైతు మేళా, రైతు ఆశీర్వాద సభను ప్రభుత్వం రద్దు చేసింది. - మిగతా3లో



## హర్మూజ్ సంక్షోభంలో భారత్ విజయం

- టోల్ చెల్లించకుండా 12 నౌకలు ఇండియాకు
- హర్మూజ్ మూసివేతతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన సంక్షోభం
- ఆ సమయంలో కేంద్ర తీసుకున్న చర్యలను వివరించిన హర్దీప్ సింగ్ పురీ
- పలు దేశాల నుంచి ముడి చమురు తెప్పించామని వెల్లడి
- దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తిని కూడా పెంచామన్న మంత్రి
- ఈ చర్యల వల్లే వినియోగదారులపై ప్రభావం పడలేదని వ్యాఖ్య

## వీబీజీ రామ్‌జీ చట్టాన్ని ఉపసంహరించాలి

- కొత్త చట్టంలో రాష్ట్రాలపై అధిక ఆర్థిక భారం మోపే నిబంధనలు ఉన్నాయి
- వాటిపై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన అభ్యంతరాలు వ్యక్తం చేసింది
- సబ్ కమిటీ నివేదిక ఆధారంగా జూలై 2న జరిగే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటాం
- గతంలో ఉపాధి హామీ పథకం కింద కూలీల వేతన భారం 100 శాతం కేంద్ర ప్రభుత్వమే భరించేదు
- మెటీరియల్ కాంపోనెంట్ లో కూడా కేంద్రం 75 శాతం వాటా కల్పించేదు
- గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



హైదరాబాద్

వీబీజీ రామ్‌జీ చట్టాన్ని ఉపసంహరించాలని తెలంగాణ గ్రామీణాభివృద్ధి, పంచాయ తీరాజ్ శాఖ మంత్రి సీతక్క స్పష్టం చేశారు. దేశ రాజధాని దిల్లీలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రులు, ఉన్నతాధికారుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వీబీజీ రామ్‌జీ చట్టం అమలుకు సంబంధించి - మిగతా3లో

# అండర్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన వెంకమ్మగూడ గ్రామ సర్పంచ్ అశోక్

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 29

నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో రెండో, మూడో వార్డుల్లో అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ సోమవారం ప్రారంభించారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ఈ పనులను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు ఉప సర్పంచ్ వడ్డే యాదయ్య, రెండో వార్డు సభ్యుడు మీనా అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించగా, గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గొర్లపల్లి అశోక్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి వార్డులో మౌలిక వసతులను మెరుగుపర్చడమే తమ లక్ష్యమని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా దశలవారీగా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుయ్యనీ రజినీత వీరేందర్ గౌడ్ గ్రామపంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, వార్డు సభ్యులు చిర్ర నరసింహ, గుండాల శ్రీనివాస్, తీగపూర్ సునీత రాజు, గొల్లపల్లి స్వప్న విజయ్, ఎర్రమోల జగన్, గుండాల మనీల రవి, మాజీ వార్డు సభ్యులు గుండాల సాములయ్య, వడ్డె శ్రీనివాస్, బుయ్యని వేణుగోపాల్ గౌడ్, కుమ్మరి దేవప్ప, డిజే నరసింహ, నాయకులు బుయ్యని సతీష్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీనివాస్, శివలింగం, శ్రీను, శ్రీకాంత్ గౌడ్, నర్సింలు, బుయ్యని శ్రీనివాస్ గౌడ్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్,





కృష్ణయ్య మొగిలిగిద్ద జగన్ గౌడ్, బుయ్యని వెంకటేష్ గౌడ్, మొగిలిగిద్ద గణేష్ గౌడ్, శ్రీకాంత్ మల్లేష్ నరసింహ వెంకటేష్, గుండాల శేఖర్, బి జగ్గు గౌడ్, కారోబార్ సిద్దూ, గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నాట్యకళా వైభవానికి ప్రతిరూపంగా సహస్రాంజలి భారతీయ సంస్కృతి సౌరభాన్ని వెదజల్లిన అద్భుత నృత్యోత్సవం

తెలుగు జ్యోతి జూన్ 29 హైద్రాబాద్

భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రతిబింబిస్తూ, కళాసౌందర్యాన్ని కొత్త తరానికి చేరువ చేసే లక్ష్యంతో శ్రీ సత్యసాయి నృత్య అకాడమీ ఆధ్వర్యం లోనిర్వ హించిన వార్షిక నృత్యోత్సవం' సహస్రాంజలి కళాభిమానులను అలరించింది. భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో అత్యంత వైభవంగా జరిగిన ఈ కార్యక్రమం నృత్యాబి ,మానులకు కనులపండువగా, కళాకారులకు చిరస్మర ణీయ అనుభూతిగా నిలిచింది. వేదికపై కళాతపస్విని, నాట్య గురువు కుమారి వాధాని సహస్ర శిష్యబృందం ప్రదర్శించిన భరతనాట్యం, శివతాండవం, కృష్ణలీలలు, దేవీ స్తుతులు, సంప్రదాయ నృత్య రూపకాలు సభికులను మంత్రముగ్ధులను చేశాయి. విద్యార్థుల హావభావాలు, ఆంగికాభినయం, లయబద్ధత, భావవ్యక్తీకరణ, వేదికపై వారి ఆత్మవిశ్వాసం ప్రతి ప్రదర్శనను అద్భుత కళాఖండంగా నిలబెట్టాయి. ప్రతి నృత్యానికి ప్రేక్షకుల నుంచి ఘన కరతాళధ్వనులు వెల్లువెత్తాయి. ఈ వేడుకకు భారతీయ శాస్త్రీయ నృత్యరంగానికి విశిష్ట సేవలందించిన ప్రముఖులు, కళాగురువులు, సాంస్కృతిక రంగ ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థుల ప్రతిభను కొనియాడారు. చిన్న వయసులోనే శాస్త్రీయ నృత్యంలో ఇంతటి నైపుణ్యం కనబరచడం అభినందనీయమని, భారతీయ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పే శక్తి శాస్త్రీయ కళల్లోనే ఉందని పేర్కొన్నారు. అకాడమీ వ్యవస్థాపకులు మాట్లాడుతూ, నృత్యం కేవలం వినోదం మాత్రమే కాదని, అది క్రమశిక్షణ, భక్తి, సంస్కారం, వ్యక్తిత్వ వికాసానికి పునాది అని అన్నారు. గురు--శిష్య పరంపరను కొనసాగిస్తూ ప్రతి విద్యార్థిని ఉత్తమ కళాకారుడిగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని వెల్లడించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అతిథులు అభినందించి జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. తల్లిదండ్రులు, కళాభిమానులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని విద్యార్థులను అభినందించారు. భారతీయ సంస్కృతి వైభవం, నాట్యకళ ఔన్నత్యం, గురుశిష్య బంధం, కళాసాధన గొప్పతనాన్ని ప్రతిబింబించిన సహస్రాంజలి'నృత్యోత్సవం ప్రతి ప్రేక్షకుడి హృదయంలో చెరగని ముద్ర వేసింది. కార్యక్రమం ముగిసిన అనంతరం పలువురు కళాప్రేమికులు దీనిని "కళా కుంభమేళా"నృత్యరంగానికి ఓ మహోత్సవం"గా



అభివర్ణించడం విశేషం.

# మియాపూర్ లో దోనేపూడి రమాదేవి ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత గొడుగుల పంపిణీ .

తెలుగుజ్యోతి, మియాపూర్ జూన్ 29:

సోమ వారం రోజు మియాపూర్ డివిజన్ లో ఎస్ ఆర్ ఎస్టేట్స్ చుట్టుపక్కల కాలనీలలో వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లే పేద మహిళలకు చేయూత కోసం వర్షాకాలం సందర్భంగా గొడుగులు పంపిణీ చేశారు. మొదట శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరెకపూడి గాంధీ చేతులమీదుగా ఓపెన్ చేయించి, వారి ఆశీస్సులతో మియాపూర్ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సహకారంతో పంపిణి చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారం అందించిన శాంతి అమ్మ, రాజేశ్వరి అమ్మ, గాయత్రి , మంజుల,శ్రీమతి రాజేశ్వరి, శ్రీమతి రమ, మాధురి, శైలశ్రీ , శ్రీమతి రాజీ , శ్రీమతి రమా శాస్త్రి, శ్రీమతి ఉష, శ్రీమతి సుజాత, శ్రీమతి చుక్క రమ, శ్రీమతి ఈశ్వరి, శ్రీమతి పద్మశ్రీ, శ్రీమతి శిరీష ల కి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , ప్రసాద్స్ ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ అండ్ చీఫ్ కోఆర్డినేటర్ లీలా ప్రసాద్ కి పేరు పేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఈ సందర్భంగా 113 మందికి గొడుగులు పంపిణి చేసారు. ఇది మా ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 48 వ సేవాకార్యక్రమం. ఈ సందర్భం గా శ్రీమతి దోనేపూడి రమాదేవి మాట్లాడుతూ మా ప్రసాద్స్ ఫౌండేషన్ ద్వారా గత 20 సంవత్సరాల నుంచి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ఇప్పటికి 18



మెగా ఉచిత వైద్య శిబిరాలు, 48 సేవా కార్యక్రమాలు నిర్వహించి ఆదరికి ఆరోగ్యం అనే ఆలోచనతో ముందుకు వచ్చారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్స్ ఫౌండేషన్ మెంబర్స్ రాకేష్ చౌదరి, శ్రీను చౌదరి, ప్రసాద్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొడుగులు తీసుకున్న పేద మహిళలు సంతోషాన్ని వ్యక్త పరిచారు.



## గూడూర్‌లో ఎస్ఐఆర్ సవరణ ప్రక్రియలో గ్రామ మాజీ సర్పంచ్ సత్తయ్య



తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 29

కొత్తూరు మండల పరిధిలోని గూడూర్ గ్రామంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని బీఎల్ఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య పాల్గొని సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు, గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఓటరు నమోదు, వివరాల సవరణ, మార్పులు, చేర్పులకు సంబంధించిన ఎన్యూమరేషన్ ఫారాల ప్రక్రియలో సహకరించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా గ్రామ ప్రజలు బాధ్యతగా ముందుకు రావాలని, వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సరిదిద్దించుకోవాలని మాజీ సర్పంచ్ బ్యాగరి సత్తయ్య సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.

## ఏరువాక పున్నమి వేళ గానుగాపూర్ దత్తాత్రేయ స్వామిని దర్శించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి



తెలుగు జ్యోతి న్యూస్ షాద్నగర్ ప్రతినిధి జూన్ 29

షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి కర్ణాటకలోని ప్రసిద్ధ గానుగాపూర్ దత్తాత్రేయ స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన, రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. ముఖ్యంగా రైతులకు అనుకూలంగా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. దర్శన అనంతరం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, రైతు సంక్షేమమే రాష్ట్రాభివృద్ధికి పునాదని పేర్కొన్నారు. ఏరువాక పున్నమి రైతులకు అత్యంత ప్రాధాన్యమైన పర్వదినమని, ఈ సందర్భంగా రైతాంగం ఆనందంగా, సుభిక్షంగా ఉండాలని దత్తాత్రేయ స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కాలనీకి చెందిన బాలకృష్ణ, అంజనేయులు, వెంకట్ రెడ్డి, మురళీ సేట్, రాజిరెడ్డి, తిమ్మారెడ్డి, కృష్ణారెడ్డి, పండరీనాథ్, సుదర్శన్ గౌడ్, యాదిరెడ్డి, కొండా నాగేష్, హరిమోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి ఏర్రోళ్ల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి



వెంకమ్మగూడలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన తహసిల్దార్ సైదులు, సర్పంచ్ గొర్లపల్లి అశోక్"

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 29

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని తహసిల్దార్ సైదులు సూచించారు. నందిగామ మండలంలోని వెంకమ్మగూడ గ్రామంలో సోమవారం ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియను తహసిల్దార్ సైదులు, గ్రామ సర్పంచ్ గొర్లపల్లి అశోక్ కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీఎల్‌వోలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రతి ఇంటికి చేరుకుని ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి, ఓటర్ల వివరాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్డే యాదయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, బుయ్యని వేణుగోపాల్ గౌడ్, మొగిలిగిద్ద గణేష్ గౌడ్, నరసింహ, కారోబార్ సిద్ధూ, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## కాజీపేటలో భారీగా గంజాయి పట్టివేత:

### ఇద్దరు నిందితుల అరెస్ట్ ఆటో సీజ్

**హనుమకొండ** : హనుమకొండ జిల్లా కాజీపేట పరిధిలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితుల నుంచి సుమారు రూ.70,000 విలువైన గంజాయిని, రవాణాకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఘటన వివరాలు:? కాజీపేట ఉమెన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్. మౌనిక కాజీపేట ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కడిపికొండ బ్రిడ్జి కింద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ప్లాస్టిక్ కవర్‌తో కనిపించారు. పోలీసులను చూడగానే వారు పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నారు.నిందితుల వివరాలు:?విచారణలో నిందితులను ఈ కింది విధంగా గుర్తించారు.?బొల్ల ప్రవీణ్ కుమార్ కడిపికొండ, హనుమకొండ నివాసి వృత్తి డైరీ ఫామ్,మొహమ్మద్ అఫ్జల్ పాషా కాజీపేట నివాసి వృత్తి

# గూడూర్, మక్తగూడలో కాంగ్రెస్ గ్రామ కమిటీల నియామకం

**గూడూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పెండ్లి మదుగు సిద్ధ గౌడ్,**
**మక్తగూడ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు దయ్యాల మల్లేష్,**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 29





కొత్తూరు మండలంలోని గూడూర్, మక్తగూడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను సోమవారం మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గూడూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కె. సిద్దు గౌడ్, యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఎం. దేవేందర్ ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా గట్టు చంద్రయ్య, కృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా మోడీ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కె. రాజు, కార్యదర్శులుగా సయ్యద్ సలీం, ఎం. కుమార్, సహ కార్యదర్శులుగా చిన్న యాదయ్య, అశోక్, ప్రచార కార్యదర్శిగా అరవింద్ గౌడ్, కోశాధికారిగా మైలారం జంగయ్య, వడ్డే హనుమంతును ఎంపిక చేశారు. యూత్ కమిటీలో వైస్ ప్రెసిడెంట్లుగా సతీష్, రాజు, జనరల్ సెక్రటరీగా సంపత్, జాయింట్ సెక్రటరీగా నవీన్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కె. సిద్దు గౌడ్ మాట్లాడుతూ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకత్వానికి, సర్పంచ్ దయానంద్ గుప్త, మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా మక్తగూడ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా దయ్యాల మల్లేష్‌ను ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా సతీష్ గౌడ్, గౌరవ అధ్యక్షుడిగా ఖయ్యూం, కార్యదర్శులుగా కాట్న పాండయ్య, వడ్డే బాబు, జనరల్ సెక్రటరీగా రవి నాయక్, సహ కార్యదర్శులుగా కాట్న జగదీశ్వర్, కె. రమేష్, అదనపు కార్యదర్శిగా నందమయ్య, కోశాధికారిగా ఆవుసుల శ్రీనును నియమించారు. నూతన కమిటీ సభ్యులను అభినందించిన మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ బోకుల శ్రీరాములు, మాజీ సర్పంచ్ రాందాస్ నాయక్, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వడ్డే శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)- 2026 అమలు సమీక్షపై వీడియో కాన్ఫరెన్స్..

తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జూన్ 29:






తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు శేరిలింగంపల్లి ఈ ఆర్ వో/ జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో 052- శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సహాయ ఎన్నికల నమోదు అధికారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)-2026 అమలును సమీక్షించడమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశం. సర్ -2026 సమర్థవంతంగా నిర్వహించేందుకు ముఖ్య ఎన్నికల అధికారి జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాలను సమావేశంలో వివరంగా సమీక్షించారు. అనంతరం, సంబంధిత అధికారులందరూ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రివిజన్ ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణలో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించడంతో పాటు అన్ని కార్యకలాపాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

# అమీన్‌పూర్‌లో స్క్రాప్ మాఫియా రాజ్యమేలుతోందా?







**చెరువు గట్టును మింగేస్తున్న వ్యర్థాలు...**
**ప్రజలు భయాందోళనలో, అధికారులు మౌనంలో**
**అర్ధరాత్రి వరకు ఆగని స్క్రాప్ దందాపై స్థానికుల తీవ్ర ఆరోపణలు... అక్రమాలకు అండ ఎవరు**

అమీన్‌పూర్, జూన్ 29: తెలుగు జ్యోతి
రిపోర్టర్ మన్నే ప్రసాద్

అమీన్‌పూర్ చెరువు గట్టు నేడు చెత్తకుప్పగా మారిందని స్థానికులు మండిపడుతున్నారు. చెరువు ఒడ్డున విరిగిన కుర్చీలు, పాత ఫర్నిచర్, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇనుప అవశేషాలు, నల్ల సంచులు, గృహోపకరణాల శిథిలాలు భారీగా పేరుకుపోవడం ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం, రాత్రి 12 గంటలు, 1 గంట దాటినా కొన్ని స్క్రాప్ దుకాణాల కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, వ్యర్థాలను చెరువు గట్టు వద్ద పడేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనివల్ల దోమలు, ఈగలు, పాములు, దుర్వాసన, కాలుష్యం పెరిగి చుట్టుపక్కల కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. కొంతమంది స్థానికులు మరింత తీవ్రమైన అనుమానాలు వ్యక్తం చేస్తూ, దొంగతనాలకు గురైన వస్తువులు లేదా ప్రభుత్వ ఆస్తులు, విలువైన లోహాలు వంటి వస్తువుల అక్రమ కొనుగోలు--అమ్మకాలు జరుగుతున్నాయా అనే కోణంలో పోలీసులు, జీఎస్టీ, మున్సిపల్, కాలుష్య నియంత్రణ శాఖలు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆరోపణలపై ప్రస్తుతం అధికారిక నిర్ధారణ లేదు. ప్రజల ఆగ్రహం... అధికారుల మౌనం ఎందుకు ఫిర్యాదులు వస్తున్నా తనిఖీలు ఎందుకు లేవు చెరువు గట్టుపై చెత్త పేరుకుపోతున్నా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు రాత్రివేళ్ల కార్యకలాపాలపై నిఘా ఎందుకు లేదు ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతున్నా సంబంధిత శాఖలు ఎందుకు స్పందించడం లేదు చెరువును కాపాడకపోతే రేపు తాగునీరు, పర్యావరణం, ప్రజారోగ్యం అన్నీ ప్రమాదంలో పడతాయి. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకుని, అక్రమ డంపింగ్‌ను అరికట్టాలి. లేదంటే ప్రజా ఉద్యమానికి దిగాల్సి వస్తుంది" అని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# 334, 344, 346, సర్వే నంబర్లలో అక్రమ రూములు కూల్చివేతలు









**సర్వే నెంబర్ 109లో ప్రభుత్వ భూమి బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు**
**ప్రభుత్వ స్థలంలో కబ్జాలను కూల్చివేసిన రెవిన్యూ సిబ్బంది**
**ప్రభుత్వ స్థలం కబ్జా చేస్తే సహించేది లేదన్న ఎమ్మార్వో వాణిరెడ్డి**

తెలుగుజ్యోతి నిజాంపేట్, ప్రతినిధి జూన్ 29:

నిజాంపేట సర్కిల్ బచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నంబర్ 344, 334, 346,109 ప్రభుత్వ భూములలో కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసి రూములు నిర్మిస్తున్నారని తహసిల్దార్ వాణి రెడ్డికి ఫిర్యాదులు అందడంతో వారు వెంటనే స్పందించి తాసిల్దార్ సూచనతో ఆర్ ఐ మల్లేశ్వరరావు తదితర అధికారుల ఆధ్వర్యంలో నిజాంపేట గ్రామంలోని సర్వే నంబర్లు 334, 344, 346 లలో ఉన్న ఆక్రమణలను కూల్చి వేశారు, సర్వే నంబర్ 109లో కొంతమంది కబ్జాకు ప్రయత్నిస్తున్నాడంతో ఆ స్థలంలో కూడా అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ స్థలం అని సైన్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ ప్రభుత్వ భూములు కబ్జాలు చేస్తే సహించేది లేదని అందులో ఎంతటి వారు ఉన్న వారిపై క్రిమినల్ కేసులు కూడా పెట్టడానికి సిద్ధమన్నారు. కనుక ఎవరు కూడా ప్రభుత్వ స్థలాలు కబ్జాలు చేయకూడదని ప్రజలు ప్రభుత్వ స్థలాలలో ప్లాట్లు కొని మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ పవిత్ర, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకమ్మగూడలో హరితహారం దిశగా అడుగులు



**భ్రమరాంబికా మల్లికార్జున ఆలయం ఆవరణలో మొక్కల పెంపకానికి స్థల పరిశీలన గ్రామ సర్పంచ్ గొర్ల పల్లి అశోక్**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 29

నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలోని భ్రమరాంబికా మల్లికార్జున ఆలయం ఆవరణలో మొక్కలు నాటేందుకు అనువైన స్థలాన్ని గ్రామ సర్పంచ్ గొల్లపల్లి అశోక్ సోమవారం పరిశీలించారు. ఆలయ పరిసరాలను మరింత పచ్చదనంతో తీర్చిదిద్దే లక్ష్యంతో త్వరలో విస్తృతంగా మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాన్ని హరితమయం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ రామకృష్ణ, ఉప సర్పంచ్ వడ్డే యాదయ్య, మాజీ వార్డు సభ్యులు బుయ్యనీ వేణుగోపాల్ గౌడ్, డీజే నరసింహ, కారోబార్ సిద్దు, నాయకుడు మొగిలిగిద్ద గణేష్ గౌడ్, బండ మల్లేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ జోగులాంబ ఆలయంలో మారుమోగిన భక్తి గీతాలు



**పౌర్ణమి సందర్భంగా శ్రీ కాశీశ్వర భజన మండలి విశేష భజన కార్యక్రమం**

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 29


నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామానికి చెందిన శ్రీ కాశీశ్వర భజన మండలి సభ్యులు పౌర్ణమి సందర్భంగా అలంపూర్ జోగులాంబ ఆలయంలో భక్తి పారవశ్యంతో ప్రత్యేక భజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులు అమ్మవారి సన్నిధిలో భక్తి గీతాలు ఆలపిస్తూ ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. భజన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. భక్తుల గోవింద నామస్మరణలు, భజనలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కాశీశ్వర భజన మండలి సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ నగర్, శ్రీరామ్ నగర్‌లో నూతన రోడ్లు వేయాలి




**సీఎంసీ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించిన: ఎం.డి. లాయక్**

తెలుగు జ్యోతి న్యూస్
గాజులరామారం, జూన్ 29:


QUTHBULLAPUR CONGRESS PARTY

గాజులరామారం డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ ఏ ఢ బి, శ్రీరామ్ నగర్ బి ప్రాంతాల్లో నూతన సీసీ రహదారుల నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతూ మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శి ఎం.డి. లాయక్ సోమవారం కుత్బుల్లాపూర్ సీఎంసీ జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎం.డి. లాయక్ మాట్లాడుతూ, ఆయా కాలనీల్లో రహదారులు పూర్తిగా దెబ్బతిని గుంతలమయంగా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సుభాష్ చంద్రబోస్ నగర్ ఏ ఢ బి, శ్రీరామ్ నగర్ బి ప్రాంతాల్లో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ రెహమాన్, నరేష్, హనీఫ్, నరేందర్ తదితరులు పాల్గొని వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు.

# మియాపూర్‌లో నూతన బౌండ్రి బైట్స్ డ్రైవ్-ఇన్ అభిరుచి కిచెన్ ప్రారంభం

## రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ








**తెలుగుజ్యోతి,మియాపూర్ జూన్ 29:**
మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా మహబూబ్‌పేట్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన బౌండ్రి బైట్స్ డ్రైవ్-ఇన్ అభిరుచి కిచెన్ ను పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి బౌండ్రి బైట్స్ డ్రైవ్-ఇన్ అభిరుచి కిచెన్ ని ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అరెకపూడి గాంధీ మాట్లాడుతూ, మియాపూర్ ప్రాంతంలో రోజురోజుకూ వ్యాపార, వాణిజ్య రంగాలు అభివృద్ధి చెందుతున్నాయని, నూతనంగా ప్రారంభమవుతున్న వ్యాపార సంస్థలు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం సంతోషకరమని అన్నారు. సంస్థ యజమానులు నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని సూచించారు.

**బౌండ్రి బైట్స్ డ్రైవ్-ఇన్ అభిరుచి కిచెన్**
నిర్వాహకులు మాట్లాడుతూ, వినియోగదారులకు రుచికరమైన, నాణ్యమైన ఆహారాన్ని అందించడమే తమ లక్ష్యమని, కుటుంబ సమేతంగా వచ్చి ఆహ్లాదకరమైన వాతావరణంలో భోజనం చేసేలా అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, రాజకీయ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సంస్థ ప్రారంభం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం అతిథులను నిర్వాహకులు ఘనంగా సత్కరించి, వచ్చిన వారికి ఆతిథ్యం అందించారు.


# గత 12 సంవత్సరాలుగా ఆమదాలవలస నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి, ప్రజాసేవలో "కే ఎం ఆర్"

**జనసేన పార్టీ నిర్మాణంలో మరో కీలక అడుగు..**
**ప్రెసిడెంట్ సెక్రటేరియట్ సపోర్ట్ టీమ్‌లో "కే ఎం ఆర్" కి అవకాశం**




**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**
జనసేన పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో చేపట్టిన "జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ" కార్యక్రమంలో భాగంగా, శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రెసిడెంట్ సెక్రటేరియట్ సపోర్ట్ టీమ్‌లో కోరుకొండ మల్లేశ్వరరావు (కేఎంఆర్ )కు కీలక బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా కోరుకొండ మల్లేశ్వరరావు మాట్లాడుతూ, ఈ అవకాశం తనకు ఎంతో గౌరవకరమైనదని, ఆనందదాయకమైనదని తెలిపారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి గత 12 సంవత్సరాలుగా ఆమదాలవలస నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి, ప్రజాసేవ కార్యక్రమాల్లో అంకితభావంతో పనిచేస్తున్న తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అధినేత తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్టీ ఆదేశాలు, మార్గదర్శకాలను సంపూర్ణంగా అనుసరిస్తూ, అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో, నిజాయితీతో, నిస్వార్థంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.జనసేన పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ప్రజల మధ్య నిరంతరం ఉంటూ, పార్టీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని కోరుకొండ మల్లేశ్వరరావు(కేఎంఆర్) స్పష్టం చేశారు.





జనసేన

తేదీ: 27-06-2026

గౌరవనీయులైన కొరుకొండ మల్లేశ్వరరావు గారికి,

12 సంవత్సరాల క్రితం ఇల్లేమో దూరం... చేతిలో దీపం లేకపోయినా గుండె నిండా ధైర్యంతో జనసేన ప్రయాణం మొదలైంది. ఈ రోజు ఆ ప్రయాణానికి తోడుగా లక్షలాది మంది జనసైనికుల విశ్వాసం ,అంకితభావం జత కలసి ఆశయాల అఖండ జ్యోతిగా నిలిచాయి. ఆ వెలుగును భావితరాలకు దారి చూపే ధ్రువ తారగా నిలపడం మనందరి బాధ్యత.

జనసేన పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసే అత్యంత కీలకమైన జనసేన పార్టీ నిర్మాణ సారథుల సమాచార సేకరణ కమిటీలో మిమ్మల్ని భాగస్వాములు చేయడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ బాధ్యతకు ఎంపికైన మీకు నా హృదయపూర్వక అభినందనలు.

మీపై ఉంచిన ఈ విశ్వాసానికి న్యాయం చేస్తూ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే పార్టీ నిర్మాణంలో మీ వంతు పాత్రను నిబద్ధతతో నిర్వర్తిస్తారనే సంపూర్ణ విశ్వాసంతో...

మీ,

పవన్ కళ్యాణ్
అధ్యక్షులు, జనసేన పార్టీ

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం, మంగళగిరి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# ఆరోగ్య సేవలు ప్రజలకు మరింత చేరువ కావాలి: ఎమ్మెల్యే కె.పి. వివేకానంద

**తెలుగు జ్యోతి న్యూస్ చింతల్ జూన్ 29:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 131వ డివిజన్ పరిధి చింతల్, సుదర్శన్ రెడ్డి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అపోలో డయాగ్నస్టిక్ సెంటర్‌ను బీఆర్ఎస్ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాణ్యమైన ఆరోగ్య సేవలు ప్రజలకు మరింత చేరువ కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఏర్పాటు చేసిన డయాగ్నస్టిక్ కేంద్రాలు ప్రజలు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకుని వ్యాధులను ముందుగానే గుర్తించేందుకు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఇటువంటి వైద్య సేవా సంస్థలు కీలక పాత్ర



పోషించాలని ఆకాంక్షించారు. అనంతరం అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు మహమ్మద్ గౌసుద్దీన్, ఆసియా బేగంను ఎమ్మెల్యే అభినందించి, ఈ కేంద్రం ద్వారా పరిసర ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య నిర్ధారణ



సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, దేవరకొండ శ్రీనివాస్, విశ్వకర్మ కాలనీ శ్రీనివాస్ రెడ్డి, కుంట సిద్ధి రాములు, నరేందర్ రెడ్డి, రాముడు యాదవ్, వెంకట్ రెడ్డి, అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ ప్రతినిధులు, వైద్య సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ వరం: వీరారెడ్డి నరేందర్ రెడ్డి

**వైద్య ఖర్చులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్**
**ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ చొరవతో 16 మందికి సహాయం**
**తెలుగు జ్యోతి న్యూస్ చింతల్: జూన్ 29**

అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రిలీఫ్ ఫండ్ ఎల్ఓసీ పత్రాలను జీడిమెట్ల 132వ డివిజన్‌కు చెందిన 16 మంది లబ్ధిదారులకు సోమవారం చింతల్‌లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పంపిణీ చేశారు. మొత్తం రూ.5,22,500 విలువైన ఎల్ఓసీ పత్రాలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి




అందజేశారు. ఈ సందర్భంగా వీరారెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, పేద ప్రజల ఆరోగ్య భద్రతే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిరుపేదలకు మెరుగైన వైద్యం అందేలా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సేవలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై సేవ చేయడమే తమ ధ్యేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం







**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూన్ 29**

నిజాంపేట్ సర్కిల్ సీఎంసీ 275 వార్డ్ భండారి లేఔట్ కాలనీ లో రోడ్ నెంబర్ మూడు బి కమ్యూనిటీ హాల్ లో భసవతారకం హాస్పిటల్ , రోటరీ క్లబ్ ,భండారీ లేఔట్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన డాక్టర్లచే క్యాన్సర్ స్క్రీనింగ్ మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయటం జరిగింది . ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ కార్పొరేటర్ జ్యోతి రెడ్డి బిఎల్ఎస్ఎస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రోటరీ క్లబ్ విజయభాస్కర్, ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 200 మందికి పైగా వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండారి లేఔట్ లో బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ వారు ఉచిత వైద్యం శిబిరాన్ని ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని ఎంతో ఖరీదైనటువంటి క్యాన్సర్, గుండె వంటి వాటికి ఉచిత పరీక్షలు చేసి సమస్యలు ఉన్నవారికి సలహాలు సూచనలు అందించిన డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమం లో భండారి లేఔట్ కాలనీ కాలనీ సంక్షేమ సభ్యులు, పెద్దలు , మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు .

# తులం బంగారం హామీ ఇంకా ఎప్పుడు నెరవేరుస్తారు.?

**ప్రభుత్వాన్ని ప్రశ్నించిన సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్.**
**తెలుగు జ్యోతి న్యూస్ 29 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని( పి ఎస్ ఆర్ )గార్డెన్ ఫంక్షన్ హాల్లో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్, టి జి ఐ ఐ సి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళ్యాణ లక్ష్మి పథకంతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని గుర్తు చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా ప్రతి మహిళకు నెలకు రూపాయలు 2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించిన హామీ ఇప్పటికీ అమలు కాలేదని విమర్శించారు. వృద్ధులకు ప్రస్తుతం ఉన్న పెన్షన్ను రూపాయలు 2,రెండువేల నుంచి రూపాయలు,4 నాలుగువేల వరకు పెంచుతామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. మహిళలకు అందిస్తామని చెప్పిన స్కూటీల కోసం మహిళలు ఆశగా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం మాట తప్పిందని విమర్శించారు . ఎన్నికల హామీలన్నింటినీ వెంటనే అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటారా? లేక హామీలే మిగిలిపోతాయా? అన్నారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది అని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ తెలియజేశారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంకా ఒక్క సంవత్సరం మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది, గత ప్రభుత్వం మీద ఇంకా ఎన్ని రోజులు ఆరోపణలు చేస్తూ కాలం గడుపుతారు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వారికి ఇచ్చిన హామీలు గుర్తు చేస్తున్నామన్నారు. కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీలో కొంత ఆలస్యం జరిగిందని, ఇకపై అలాంటి పరిస్థితి రాకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.






# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును కాపాడుకోవాలని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి వ

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 29**

ప్రత్యేక సమగ్ర సవరణ(రా×=) పేరుతో ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు. ఆ హక్కును ఏ కారణం చేతనైనా దూరం చేసే చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, రాజకీయ పక్షపాతం లేకుండా సవరణ ప్రక్రియ నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు ప్రతి గ్రామం, వార్డు, బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి, వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని కోరారు. పేరు లేకపోయినా లేదా వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సరిదిద్దుకోవాలని సూచించారు.



# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ )-2026 అమలు సమీక్షపై వీడియో కాన్ఫరెన్స్






**శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం - 052**
**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి: 29 జూన్ :**

తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు శేరిలింగంపల్లి ఈ ఆర్ ఓ / జోన్ జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో 052–శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సహాయ ఎన్నికల నమోదు అధికారులు ఏ ఈ ఆర్ ఓ ఎస్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్ )–2026 అమలును సమీక్షించడమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ముఖ్య ఉద్దేశం. ఎస్ ఐ ఆర్ 2026 సమర్థవంతంగా నిర్వహించేందుకు ముఖ్య ఎన్నికల అధికారి జారీ చేసిన ఆదేశాలు, మార్గదర్శకాలను సమావేశంలో వివరంగా సమీక్షించారు. అనంతరం, సంబంధిత అధికారులందరూ నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రివిజన్ ప్రక్రియను కచ్చితంగా నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణలో ఖచ్చితత్వం, పారదర్శకత పాటించడంతో పాటు అన్ని కార్యకలాపాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

# మదీనాగూడ బార్బిక్యూ నేషన్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు




**మదీనాగూడ బార్బిక్యూ నేషన్‌లో షాకింగ్ లోపాలు బయటపడ్డాయి**
**ఫుడ్ సేఫ్టీ తనిఖీల్లో బార్బిక్యూ నేషన్‌కు షాక్**
**రిఫ్రిజిరేటర్ల వద్ద బొద్దింకలు... బార్బిక్యూ నేషన్‌పై అధికారుల ఆగ్రహం**
**లేబుల్స్ లేని ఫుడ్ ఐటమ్స్**
**మదీనాగూడ రెస్టారెంట్‌కు నోటీసు**
**79% మార్కులు మాత్రమే**
**బార్బిక్యూ నేషన్‌పై ఇంప్రూవ్‌మెంట్ నోటీసు**
**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి, జూన్ 29 :**

మదీనాగూడలోని జీఎస్ఎం మాల్‌లో ఉన్న 'బార్బిక్యూ నేషన్' రెస్టారెంట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రత, మెడికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు సరైన విధంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. అయితే, రెస్టారెంట్ నిర్వహణలో పలు లోపాలు బయటపడ్డాయి. ముఖ్యంగా ఫ్రూట్ స్టోరేజ్ ప్రాంతం, రిఫ్రిజిరేటర్ల వద్ద బొద్దింకల కదలికలు కనిపించాయి. అలాగే కూరగాయల క్రేట్లు, నీటి కంటైనర్లు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. లేబుల్స్ లేకుండా నిల్వ ఉంచిన బ్రౌనీలు, కుల్ఫీలను అధికారులు వెంటనే పారబోయించారు. అదనంగా, ఫుడ్ టెస్టింగ్ మరియు పెస్ట్ కంట్రోల్‌కు సంబంధించిన రికార్డులు అందుబాటులో లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మొత్తం 110 మార్కులకు గాను ఈ రెస్టారెంట్‌కు 86 మార్కులు (79%) మాత్రమే లభించాయి. లోపాలను తక్షణం సరిచేయాలని సూచిస్తూ అధికారలు 'ఇంప్రూవ్‌మెంట్ నోటీసు' జారీ చేశారు.

# నేడు కొత్తూరు నందిగామ మండలాలకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రాక

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జూన్ 29**



షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మంగళవారం నందిగామ మండలం, కొత్తూర్ మున్సిపల్ పరిధిలో పలు ముఖ్య కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పరిశీలనతో పాటు క్రీడా, పరిపాలనా కార్యక్రమాలకు హాజరుకానున్నారు.

**కార్యక్రమాల వివరాలు:**

ఉదయం 9:30 గంటలకు -- నందిగామ మండలంలోని చాకలిదాని గుట్ట తండాలో నిర్వహించే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 10:00 గంటలకు -- నందిగామ మండలంలోని రంగాపూర్ గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై నిర్వహించే కార్యక్రమానికి హాజరవుతారు. ఉదయం 11:00 గంటలకు -- చేగూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకల్లో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేస్తారు. ఉదయం 11:30 గంటలకు -- కొత్తూర్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే మున్సిపల్ కమిషనర్ పదవీ విరమణ (రిటైర్మెంట్) కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలియజేస్తారు. మంగళవారం పర్యటనలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉంది.

# డాక్టర్ అవార్డు గ్రహీత ,డీ ప్రేమానందం శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో పూలమాలతో సత్కరించిన నాయకులు.











**కోడూరు రమేష్ సదాశివపేట ఏఎంసీ మాజీ చైర్మన్.**
**ఇంద్రకరణ్ మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఎన్ బిక్షపతి.**

తెలుగు జ్యోతి న్యూస్ 29 జూన్
సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, సదాశివపేట పట్టణంలో డాక్టర్, డీ ప్రేమానందం కు శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలతో శాలువాలతో సత్కరించి స్వీట్లు తినిపించిన కోడూరు రమేష్ సదాశివపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఎన్ బిక్షపతి ఇంద్రకరణ్ మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు, సదాశివపేట పట్టణ సంగమేశ్వర్ జైన్ వ్యాపారవేత్త, సదాశివపేట పట్టణంలో ఘనంగా సత్కరించారు. ఈ మధ్యకాలంలో డి ప్రేమానందం కు ,(ఆసియా వేదిక ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసర్చ్ స్ఫూర్తి అకాడమీ )వారు గత మూడు దశాబ్దాలుగా ,30 సంవత్సరాలుగా సామాజిక కార్యకర్తగా ,సోషల్ వర్కర్ గా, చేసిన సేవలను గుర్తించిన డాక్టర్ ఆకుల రమేష్, లయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి బృందం గుర్తించి డాక్టరేట్ అవార్డును అందించిన సందర్భంగా, ఈరోజు సదాశివపేట పట్టణంలో ఓ ప్రైవేట్ కార్యాలయంలో కోడూరు రమేష్ మరియు ఎన్ బిక్షపతి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు పట్లోళ్ల ప్రతాపరెడ్డి ఇంద్రకరణ్ మాజీ ఎంపీటీసీ సభ్యులు బి ఆర్ ఎస్ నాయకులు, ముస్లిం మైనార్టీ నాయకులు, బి ఆర్ ఎస్ నాయకులు అబ్దుల్ రహీం, నాయకులు బ్రహ్మానంద రెడ్డి, ఉల్లిగడ్డల బసవరాజ్, పి వీరారెడ్డి, బి అశోక్, కే సతీష్ సంగమేశ్వర్ జైన్, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలతో పూలమాలతో సత్కరించి స్వీట్లు తినిపించడం జరిగింది. డాక్టర్ డీ ప్రేమానందం మాట్లాడుతూ మా స్నేహితులు, నన్ను గౌరవించి సదాశిపేట లోని వారి కార్యాలయానికి పిలిపించి సత్కరించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మీ యొక్క ఆశీస్సులను, అనుభవాలను, సలహాలను, సూచనలు పాటిస్తూ మరింత బాధ్యతగా సామాజిక సేవలు చేస్తానని తెలియజేయడం జరిగింది. ఈరోజు నాకు సత్కరించి నా వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

# ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కు నిర్మల జగ్గారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్.

**అప్పు కుంటూ పోతే మీ పాత చిట్టా బయటపడతాం.**
**సంగారెడ్డి వేదికగా టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి పొలిటికల్ పంచ్.**
**గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూనే కాంగ్రెస్ పథకాలు అమలు చేస్తున్నాం.**
**ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టబోయిన ఎమ్మెల్యేకు చుక్కలు చూపించిన తూర్పు నిర్మలమ్మ.**
**రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాధ లేకపోయినా ప్రజలకు కాంగ్రెస్ అండ నిర్మల జగ్గారెడ్డి సృష్టి కరణం.**

తెలుగు జ్యోతి న్యూస్ 29 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.





సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో టి జి ఐ ఐ సి చైర్ పర్సన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి తనదైన శైలిలో పొలిటికల్ హీట్ పెంచారు. పోతిరెడ్డిపల్లి లో జరిగిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ వేదికపై కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు చేయడానికి ప్రయత్నించిన బి.ఆర్.ఎస్ సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ కు నిర్మల జగ్గారెడ్డి గట్టి కౌంటర్ ఇచ్చారు. అప్పుల చిట్టాను బయటపెట్టిన నిర్మల, కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ తులం బంగారం, మా లక్ష్మి పథకం ఎప్పుడు ఇస్తారంటూ కాంగ్రెస్ హామీలను ప్రశ్నించారు. దీనిపై ఏమాత్రం తగ్గకుండా నిర్మల జగ్గారెడ్డి అంతే వేగంగా రియాక్ట్ అయ్యారు.
గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం రాష్ట్రానికి చేసిన అపారమైన అప్పులను తీర్చడానికి మాకు ప్రస్తుతం సమయం పడుతుంది అంటూ గత పాలకుల ఆర్థిక వైఫల్యాలను ఆమె నేరుగా ఎండగట్టారు. పథకాల అమలుపై ధీమా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కడ వెనుకడుగు వేయకుండా ఒక్కొక్కటిగా పథకాలను అమలు చేస్తూ ప్రజలకు విరివిగా చేయూతనిస్తుందని తూర్పు నిర్మలా జగ్గారెడ్డి స్పష్టం చేశారు. మహిళల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

**సంగారెడ్డి ఎమ్మెల్యేకు వేదికపైనే స్ట్రాంగ్ కౌంటర్..**
చివరగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ను ఉద్దేశించి తూర్పు నిర్మల జగ్గారెడ్డి వేసిన పొలిటికల్ పంచ్ సభలో కాకర రేపింది. ఇలా హామీల గురించి మీరు నవ్వుతూ పోతే, గత 10 సంవత్సరాల మీ పాలనలో ఇచ్చిన మోసపూరిత హామీలను మేము కూడా తవ్వాల్సి వస్తుంది జాగ్రత్త అంటూ నిర్మల జగ్గారెడ్డి స్పష్టం చేశారు. దీంతో వేదికపై విమర్శలు చేద్దామనుకున్న ఎమ్మెల్యేకు నిర్మల జగ్గారెడ్డి దెబ్బకు గట్టి సమాధానం లభించినట్లు అయింది.

# మన వరంగల్ వసీ మహేష్ దీక్షిత్ కొత్త ఐబీ చీఫ్




**వరంగల్ :** దేశ రక్షణ, అంతర్గత భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన నిఘా విభాగం ఇంటెలిజెన్స్ బ్యూరో సరికొత్త బాస్‌ను కేంద్రం నియమించింది. భారత ప్రభుత్వ అత్యున్నత నియామకాల కమిటీ దేశ రక్షణ రంగంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పోస్టుకు తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ మహేష్ దీక్షిత్‌ను నియమించింది. దేశవ్యాప్తంగా ఉన్న అంతర్గత భద్రతా సవాళ్లు, సరిహద్దు ఉగ్రవాదం, సైబర్ దాడుల ముప్పు పెరిగిపోతున్న వేళ.. ప్రధాని నరేంద్ర మోదీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ టీమ్ ఈ వ్యూహాత్మక ఎంపిక చేసింది. ఈ నియామకంతో తెలుగు రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణ ఐపీఎస్ కేడర్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కినట్లయింది. క్షేత్రస్థాయిలో నిఘా ఆపరేషన్లు అత్యంత విజయవంతంగా నిర్వహించిన ట్రాక్ రికార్డ్ మహేష్ దీక్షిత్‌కు ఉంది. గతంలో దేశంలోనే అత్యంత సున్నితమైన ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌లో ఆయన చేసిన కౌంటర్-ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్ కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రశంసలు అందుకున్నాయి. షాడో ఆఫీసర్‌గా, టెక్-సావీ నిఘా నిపుణుడిగా పేరు తెచ్చుకున్న ఒక తెలుగు కేడర్ అధికారి.. దేశ రక్షణ వ్యవస్థకు గుండెకాయ లాంటి ఐబీకి చీఫ్ అయ్యారు. నూతన ఐబీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న డాక్టర్ మహేష్ దీక్షిత్ 1993 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేడర్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన.. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ కేడర్ కిందకు వచ్చారు. పోలీస్ సర్వీస్‌లో జాయిన్ అయిన మొదటి రోజు నుంచే టఫ్ ఆఫీసర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. క్షేత్రస్థాయిలో లా అండ్ ఆర్డర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, తెరవెనుక జరిగే నేరాలను, దేశద్రోహ వ్యూహాలను ముందే పసిగట్టే ఇంటెలిజెన్స్ బ్రెయిన్ ఆయన సొంతం. కేంద్ర ప్రభుత్వ డెప్యుటేషన్‌పై ఇంటెలిజెన్స్ బ్యూరోలో అడుగుపెట్టిన తర్వాత మహేష్ దీక్షిత్ కెరీర్ గ్రాఫ్ వేగంగా పెరిగింది. ఐబీలో జాయింట్ డైరెక్టర్‌గా, అదనపు డైరెక్టర్‌గా అత్యంత కీలకమైన విభాగాలను ఆయన పర్యవేక్షించారు. 2024 సెప్టెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆయనను ఇన్-సిటు ప్రాతిపదికన స్పెషల్ డైరెక్టర్ గా పదోన్నతి కల్పించింది. నిఘా రంగంలో దశాబ్దాల అనుభవం, క్లిష్టమైన కేసులను ఛేదించడంలో ఆయన చూపిన చొరవను గుర్తించి, ప్రస్తుత ఐబీ డైరెక్టర్ పదవీకాలం

## మేము మాట్లాడలేక కాదు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తుచేయడం, వాటి అమలు కూడా మా బాధ్యత.**
**మాటలు కాదు ప్రజలకు పనులు కావాలి.**
**మాటల పంచాయతి కోసం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వేదిక కాదు.. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.**

తెలుగు జ్యోతి న్యూస్ 29 జూన్
సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.



మా ప్రభుత్వం 10 సంవత్సరాలలో 5, ఐదు లక్షల కోట్ల అప్పు చేస్తే.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలకు 4, నాలుగు లక్షల కోట్లు అప్పు చేసినారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో హామీలు ఇచ్చి, తర్వాత మాటలు మార్చి తప్పించుకోవడం మాకు రాదు. ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేయడం, వాటి అమలు కూడా మా బాధ్యత. అధికారంలోకి వచ్చే ముందు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలియదా? ఇప్పుడు ప్రతి హామీకి గత ప్రభుత్వం అప్పులు చేసింది అనే ఒక సాకుతో ఎంతకాలం కాలం గడుపుతారు,? మా ప్రభుత్వం పది సంవత్సరాల్లో 5 లక్షల కోట్లు అప్పుచేసి కాలేశ్వరం ప్రాజెక్టును, రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ఆస్తులను పెంచితే, మీరు రెండున్నర ఏళ్లలో 4 లక్షల కోట్ల అప్పులు చేసి ఏమి అభివృద్ధి చేశారు? ఒక్క హామీ సరిగా అమలు చేయలే. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మాత్రం పూర్తిగా విఫలమైంది అన్నారు చింత ప్రభాకర్. ప్రజలు అడిగింది సాకులు కాదు అమలు చేయాలి.

**అప్పులు చేసిన రాష్ట్ర ఆస్తులను పెంచాం**
.. అభివృద్ధికి బాటలు వేసాం. కానీ మీరు మాత్రం అప్పులను సాకుగా చూపిస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టారు. ఇలాగే మాటలతో కాలం వెలదీస్తే ప్రజలే తగిన సమయంలో తగిన తీర్పు ఇస్తారు. తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన పాలన ఏదో ప్రజలకు బాగా తెలుసు అన్నారు చింత ప్రభాకర్. మరో సంవత్సరం తర్వాత ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో, ఎవరి పాలనను నమ్ముతున్నారు బ్యాలెట్ బాక్స్ స్పష్టంగా చెబుతుందన్నారు సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్.

## ఏరువాక పౌర్ణమి పర్వదినం సందర్భంగా గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజేశ్వరరావు దేశ్ పాండే.





తెలుగు జ్యోతి న్యూస్ 29 జూన్
సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామంలో పవిత్రమైన ఏరువాక పౌర్ణమి పర్వదినం సందర్భంగా గోమాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే. ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. లోక కళ్యాణం కోసం, రైతాంగ శ్రేయస్సు కోసం గోమాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వాసు, నాగరాజు, విజయ్, ద్వారక రవి, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమి పర్వదినం సందర్భంగా గోమాతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజేశ్వరరావు దేశ్ పాండే.

తెలుగు జ్యోతి న్యూస్ 29 జూన్ సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.




సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామంలో పవిత్రమైన ఏరువాక పౌర్ణమి పర్వదినం సందర్భంగా గోమాత పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేశ్వరరావు దేశ్ పాండే. ముఖ్య అతిథిగా సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజిరెడ్డి గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. లోక కళ్యాణం కోసం, రైతాంగ శ్రేయస్సు కోసం గోమాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వాసు, నాగరాజు, విజయ్, ద్వారక రవి, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బిజినెస్

### నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్‌లు.. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలే కారణం..!




దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాలతో ముగిశాయి. పశ్చిమాసియా లో మళ్లీ తలెత్తిన ఉద్రిక్తతల నేపథ్యంలో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. దీనికితోడు ఆటో, ఐటీ, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ స్టాక్స్ లో అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు భారీగా నష్టపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 372.10 పాయింట్లు నష్టపోయి 76,728.37 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 109.75 పాయింట్లు క్షీణించి 23,946.25 వద్ద ముగిసింది. అంతర్జాతీయంగా నెలకొన్న ఆందోళనలతో ట్రేడర్లు రిస్క్ తీసుకోవడానికి వెనుకాడారు. దాంతో దాదాపు అన్ని రంగాల్లోనూ అమ్మకాలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ షేర్లు ప్రధాన నష్టాల్లో ఉన్నాయి. సాంకేతిక నిపుణుల విశ్లేషణ ప్రకారం.. నిఫ్టీకి 24,000 కీలక నిరోధంగా మారింది. దీనిని దాటితే 24,100-24,200 స్థాయిల్లో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇక దిగువన 23,900 తక్షణ మద్దతుగా, 23,800 బలమైన మద్దతుగా పనిచేస్తుందని వారు తెలిపారు. ఇవాళ ట్రేడింగ్‌లో ఫార్మా, మెటల్, హెల్త్‌కేర్ రంగాలు రాణించగా.. ఆటో, కెమికల్, ఆయిల్ అండ్ గ్యాస్ రంగాలు అత్యధికంగా నష్టపోయాయి. బ్రాడర్ మార్కెట్లలోనూ మిడ్‌క్యాప్ సూచీ 0.37 శాతం, స్మాల్‌క్యాప్ సూచీ 0.62 శాతం మేర నష్టపోయాయి. రాబోయే రోజుల్లో పశ్చిమాసియా పరిణామాలు, ఇతర అంతర్జాతీయ సంకేతాలు మార్కెట్ గమనాన్ని నిర్దేశిస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

### ఆ 3 బ్యాంకులు విలీనం కాబోతున్నాయా? నిజమెంత?




ఇంటర్నెట్ డెస్క్: దేశంలోని మూడు ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనమంటూ జరుగుతున్న ప్రచారాన్ని కేంద్రం ఖండించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ , కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విలీనానికి ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు సామాజిక మాధ్యమాల్లో సర్క్యులేట్ అవుతున్న ఓ ఫొటో నకిలీదని తేల్చి చెప్పింది. ఈ ప్రచారం అవాస్తవమని, ఎవరూ నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తూ పీఐబీ ఫ్యాక్ట్ చెక్ విభాగం 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టింది. బ్యాంకులకు సంబంధించిన అధికారిక సమాచారాన్ని ఆర్‌బీఐ వెబ్‌సైట్‌లో చెక్ చేసుకోవచ్చని తెలిపింది. ఏదైనా అనుమానాస్పద సమాచారాన్ని గుర్తిస్తే తమ వాట్సప్ నంబర్ 8799711259, ఈ-మెయిల్ factcheck@pib.gov.inకు పంపవచ్చని ప్రజలను కోరింది.

# జూలై ఒకటో తేదీ నుంచి మారనున్న కొన్ని రూల్స్..!

కొత్త నెల ప్రారంభం కానుందంటే ఆర్థికంగా కొన్ని కీలక మార్పులు జరిగే అవకాశం ఉంటుంది. డబ్బు, బ్యాంకింగ్ (దీుఅనెఅఅస్త్ర), పన్నులు (ఖుఇవం), క్రెడిట్ కార్డుల (జతీవసత్ ఝుతీసం) కు సంబంధించి ఏదో అప్‌డేట్ ఉంటూ ఉంటుంది. ఈ క్రమంలో జూలై 1 నుంచి ఆధార్ (ఙూసష్త్రుుతీ) నుంచి పాస్‌పోర్ట్ (ఖుంంజూశీతీ), ఐటీఆర్ (×ు=) నుంచి క్రెడిట్ కార్డుల వరకు పలు కొత్త మార్పులు అమల్లోకి రానున్నాయి. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయపు పన్ను రిటర్నులు జూలై 31 లోపు దాఖలు చేయాలి. ఐటీఆర్-1, ఐటీఆర్-2 దాఖలుచేసే వారికి ఈ గడువు వర్తిస్తుంది. ఆలస్యమైతే జరిమానా పడే అవకాశం ఉంది. కొన్ని పన్ను ప్రయోజనాలు కూడా కోల్పోయే అవకాశం ఉండవచ్చు. కాబట్టి చివరి తేదీ వరకు వేచి ఉండకుండా ముందుగానే రిటర్నులు దాఖలు చేయడం మంచిది.

**ఆధార్‌లో ఈ-మెయిల్ అప్‌డేట్**

ఆధార్ వినియోగదారులకు శుభవార్త. ఆధార్‌లో నమోదైన ఈ-మెయిల్ చిరునామాను మార్చుకోవడానికి ఇకపై రూ.75 చెల్లించాల్సిన అవసరం లేదు. ఆధార్ మొబైల్ యాప్ ద్వారా ఈ సేవను ఉచితంగా పొందవచ్చు. ఈ సదుపాయం 2026 డిసెంబర్ 31 వరకు అందుబాటులో ఉంటుంది.




**ఎస్‌బీఐ క్రెడిట్ కార్డుల్లో కొత్త రూల్స్**

ఫోన్‌పే ఎస్‌బీఐ క్రెడిట్ కార్డుల రివార్డు పాయింట్ల విధానంలో మార్పులు వస్తున్నాయి. కొన్ని లావాదేవీలపై ఇకపై రివార్డు పాయింట్లు ఇవ్వరు. అలాగే ఖర్చులు నిర్దేశిత పరిమితి దాటితేనే పాయింట్లు లభిస్తాయి. ఈ మార్పులు ఎంపిక చేసిన కార్డులకు మాత్రమే వర్తిస్తాయి.

**హెచ్‌డీఎఫ్‌సీ కొత్త షరతు**

హెచ్‌డీఎఫ్‌సీ క్రెడిట్ కార్డు వినియోగదారులకు ఎయిర్‌పోర్ట్ లాంజ్ సదుపాయంపై కొత్త నిబంధన అమల్లోకి వస్తుంది. ఒక త్రైమాసికంలో మూడు ఉచిత లాంజ్ సందర్శనలు పొందాలంటే.. అంతకుముందు త్రైమాసికంలో కనీసం రూ.60 వేలు ఖర్చు చేసి ఉండాలి.

**పాస్‌పోర్ట్ సేవలు ఖరీదు**

జూలై 1 నుంచి పాస్‌పోర్ట్ ఫీజులు పెరగనున్నాయి. సాధారణ, తత్కాల్ పాస్‌పోర్ట్‌లకు కొత్త రుసుములు అమల్లోకి వస్తాయి. దేశీయంగా, విదేశాల్లో దరఖాస్తు చేసుకునే వారందరికీ ఈ మార్పులు వర్తిస్తాయి.

**బ్యాంకుల మిస్‌సెల్లింగ్‌కు చెక్**

బ్యాంకులు అవసరం లేని బీమా, పెట్టుబడి ఉత్పత్తులను బలవంతంగా విక్రయించకుండా ఆర్‌బీఐ కొత్త నిబంధనలు తీసుకొస్తోంది. జూలై 1 నుంచే ఈ మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయి. కస్టమర్ల ప్రయోజనాలను కాపాడడమే దీని ఉద్దేశం.

# జులైలో బ్యాంక్ హాలిడేస్: 12 రోజులు సెలవు!

జూలై 2026 సమీపిస్తున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా బ్యాంక్ ఖాతాదారులు తమ పనులను ముందుగానే ప్లాన్ చేసుకుంటున్నారు. ఈ నెలకు సంబంధించిన సెలవుల జాబితాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) విడుదల చేసింది. ఇందులో ప్రాంతీయ పండుగలు, జాతీయ స్థాయి ఆచారాలు, అలాగే ప్రతి వారం వచ్చే వారాంతపు సెలవులు కూడా ఉన్నాయి.

జూలై 6న మిజోరాంలో ఎంహెచ్‌ఐపీ డే సందర్భంగా బ్యాంకులకు సెలవు

జూలై 9న మేఘాలయలో బెహ్ డెయిన్‌ఖ్లామ్ పండుగ కారణంగా బ్యాంకులు పనిచేయవు

జూలై 16న ఒడిశా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల్లో రథయాత్ర, హరేలా వంటి పండుగల కారణంగా బ్యాంక్ సేవలు రద్దు

జూలై 17న మేఘాలయలో యూ తిరోత్ సింగ్ వర్ధంతి

జూలై 18న సిక్కింలో ద్రుక్పా త్షే-జి బౌద్ధ పండుగ

జూలై 22న త్రిపురలో ఖార్చి పూజ సందర్భంగా బ్యాంకులకు సెలవు

ఇవి కాకుండా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేయబడతాయి. 2026 జూలైలో ఆదివారాలు జూలై 5, 12, 19, 26 తేదీలకు వస్తాయి. అలాగే రెండో శనివారం జూలై 11, నాలుగో శనివారం జూలై 25న కూడా బ్యాంక్ కార్యకలాపాలు ఉండవు. మొత్తం మీద బ్యాంకులకు 12 రోజులు సెలవులన్నమాట. ఈ సెలవుల కారణంగా బ్యాంక్ బ్రాంచ్ సేవలు అందుబాటులో ఉండకపోయినా, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు మాత్రం కొనసాగుతాయి. ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ, డెబిట్ మరియు క్రెడిట్ కార్డులు, అలాగే ఏటీఎం సేవలు సాధారణంగా పనిచేస్తాయని రిజర్వ్ బ్యాంక్ సూచించింది.




# స్టోక్స్ వీడ్కోలు టెస్టులో ఇంగ్లండ్ ఓటమి.. సిరీస్ న్యూజిలాండ్ కైవసం..!

స్వదేశంలో బజ్‌బాల్ ఆటతో రెచ్చిపోయే ఇంగ్లండ్‌ను న్యూజిలాండ్ చిత్తుగా ఓడించింది. ఓవల్ టెస్టులో విజయంతో సిరీస్ సమం చేసిన కివీస్ నాటింగ్‌హమ్ టెస్టులో 160 పరుగులతో గెలిచి సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఛేదనలో తడబడిన ఆతిథ్య జట్టు.. ఫౌల్క్స్(3-52) ధాటికి కుప్పకూలింది. జేమీ స్మిత్(60)అర్ధ శతకంతో పోరాడినా గట్టెక్కించలేకపోయాడు. ఫలితంగా టెస్టు సిరీస్‌లో వెనకబడిన న్యూజిలాండ్..2-1తో విజేతగా నిలవడం ఇదే మొదటిసారి. ఇక మ్యాచ్ మధ్యలోనే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన బెన్ స్టోక్స్‌ను ఈ పరాజయం మరింత బాధించనుంది. సిరీస్ విజేతను నిర్ణయించే నాటింగ్‌హమ్ టెస్టులో తొలి రోజే ఆధిపత్యం చెలాయించిన న్యూజిలాండ్‌ను ఇంగ్లండ్‌ను మట్టకరిపించింది. రెండో ఇన్నింగ్స్‌ను 288-9 వద్ద డిక్లేర్ చేసిన కివీస్.. ఐదోరోజు ప్రత్యర్థిని పడగొట్టింది. జకారీ ఫౌల్క్స్(3-52) విజృంభణతో టాపార్డర్ విఫలమవ్వగా.. జేమీ స్మిత్(60), గస్ అట్కిన్సన్(19)లు ప్రతిఘటించారు. లంచ్‌కు వెళ్లిన ఇంగ్లండ్.. కాసేపటికే మూడు వికెట్లు కోల్పోయింది. దాంతో, చివరి మ్యాచ్ ఆడుతున్న కెప్టెన్ బెన్ స్టోక్స్‌కు విజయంతో వీడ్కోలు పలకాలనుకున్న ఆతిథ్య జట్టు ఆశలు ఆవిరయ్యాయి.

**డకెట్ శతకంతో..**

తొలి ఇన్నింగ్స్‌లో ధీటుగా బదులిచ్చింది ఇంగ్లండ్. ఓపెనర్ బెన్ డకెట్(113) శతకంతో భారీ స్కోర్‌కు బాటలు వేశాడు.



మరో ఎండ్‌లో కుర్రాడు జాకబ్ బెథెల్(74) అర్ధ శతకంతో భయపెట్టాడు. కానీ, న్యూజిలాండ్ పేసర్లు మూడో రోజు ఆరంభంలోనే రెచ్చిపోయారు. నాథన్ స్మిత్(4-91), జకారీ ఫౌల్క్స్(3-35), విలియం ఓ రూర్కీ(3-53)లు వికెట్ల వేటతో స్టోక్స్ సేనను పడగొట్టారు.

బెన్ డకెట్(113), జాకబ్ బెథెల్(74)

విలియం ఓ రూర్కీ(3-53) ధాటికి తొలి సెషన్‌లోనే నాలుగు వికెట్లు కోల్పోయిన ఆతిథ్య జట్టు.. తొలి ఇన్నింగ్స్‌లో 354కే ఆలౌటైంది. కివీస్‌కు 84 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. తొలుత టామ్ లాథమ్(151), డెవాన్ కాన్వే(157)ల శతకాలో న్యూజిలాండ్ 438 పరుగులు చేసింది.

### 2028 ఒలింపిక్స్.. అర్హత సాధించిన భారత మహిళల క్రికెట్ జట్టు

ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ 2026లో గ్రూప్ దశలోనే టోర్నీ నుంచి నిష్క్రమించి బాధలో ఉన్న భారత మహిళల క్రికెట్ జట్టుకు గుడ్‌న్యూస్. 2028 ఒలింపిక్స్‌కు హర్మన్‌ప్రీత్ సేన అర్హత సాధించింది. ఈ మేరకు ఐసీసీ, అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ధ్రువీకరించాయి. ప్రస్తుతం జరుగుతున్న మహిళల టీ20 ప్రపంచ కప్‌లో టీమ్ఇండియా సెమీ ఫైనల్స్‌కు చేరుకోలేకపోయింది. అయితే, ఈ టోర్నీలో ఆసియా తరఫున భారత్ అత్యుత్తమ ప్రదర్శన చేసింది. దీంతో భారత జట్టు ఒలింపిక్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా కూడా క్వాలిఫై అయ్యాయి. అమెరికాలోని లాస్ ఏంజెలెస్ వేదికగా 2028 ఒలింపిక్ గేమ్స్ జరగనున్నాయి. 1900లో ఒక్కసారి మాత్రమే ఒలింపిక్స్‌లో భాగమైన క్రికెట్.. 2028లో పునరాగమనం చేయబోతున్న సంగతి తెలిసిందే. లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ పోటీలను ఆరు జట్లతో నిర్వహించనున్నారు.



## స్పోర్ట్స్

### హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జైత్రయాత్ర.. వరుసగా నాలుగో విజయం



**హైదరాబాద్:** టీజీ20 లీగ్ 2026లో హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ జైత్రయాత్ర కొనసాగుతోంది. సోమవారం అన్విత ఖమ్మం ఏసెస్‌తో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 56 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఈ-ఛాంపియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 211పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో ఖమ్మం 155/9 పరుగులకు పరిమితమైంది. హిమతేజ (64; 44 బంతుల్లో 5 ఫోర్లు, 4 సిక్స్‌లు) ఒక్కడే పోరాడాడు. మిగతా బ్యాటర్లు చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేదు. వాఫి కచ్చి (21), సహేంద్ర మల్లు (16), విద్యానంద రెడ్డి (16) పరుగులు చేశారు. హైదరాబాద్ బౌలర్ శ్రీనికేత్ (3/28) ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. అజయ్‌దేవ్ గౌడ్ 2, గడుగు గణేశ్ 2, షణ్ముఖ అశ్విన్, అన్విత్ రెడ్డి ఒక వికెట్ తీశారు. ఖమ్మంకు నాలుగు మ్యాచ్‌ల్లో ఇది రెండో ఓటమి. తొలుత హైదరాబాద్ బ్యాటర్లలో ఓపెనర్, కెప్టెన్ అభిరథ్ రెడ్డి (59; 26 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్స్‌లు), ఆఖర్లో గడుగు గణేశ్ (44; 21 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) మెరుపులు మెరిపించారు. సాయివికాస్ (22), అన్విత్‌రెడ్డి (32), షణ్ముఖ అశ్విన్ (19), ప్రణవ్ వర్మ (18) రాణించారు. అభిరథ్ రెడ్డి ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. విద్యానంద రెడ్డి, సాకేత్ బౌలింగ్‌లో ఒక్కో సిక్స్ బాదిన హైదరాబాద్ కెప్టెన్.. మహేశ్ విప్పర్ల వేసిన నాలుగో ఓవర్‌లో వరుసగా 4, 4, 6, 6 బాదేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. విద్యానంద వేసిన ఐదో ఓవర్‌లో వరుసగా 6, 4, 4, 4తో విరుచుకుపడి 18 బంతుల్లోనే అర్ధ శతకం పూర్తి చేసుకున్నాడు. దీంతో ఐదు ఓవర్లకే ఈ-ఛాంపియన్స్ 67/0తో నిలిచింది. అభిరథ్‌ను వేద్ రెడ్డి పెవిలియన్‌కు పంపి ఖమ్మంకు బ్రేక్ ఇచ్చాడు. తర్వాత వచ్చిన బ్యాటర్లు తలో చేయి వేసి ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించారు. చివర్లో గణేశ్ దూకుడుగా ఆడటంతో స్కోరు 200 దాటింది. ఖమ్మం బౌలర్లలో సాకేత్, వేద్ రెడ్డి, సహేంద్ర తలో 2, జీఎస్‌కే రెడ్డి ఒక వికెట్ పడగొట్టారు.



# సూర్యతో హోంబలే ఫిలింస్ భారీ ప్రాజెక్ట్.. 'జై భీమ్' కాంబో రిపీట్.. ఫ్యాన్స్‌కు బిగ్ సర్‌ప్రైజ్!

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్ వచ్చింది. 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించిన హోంబలే ఫిలింస్ తమ తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించింది. సూర్య హీరోగా, 'జై భీమ్' దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వంలో ఈ భారీ చిత్రం రూపొందనుండటం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. గత కొన్ని రోజులుగా సూర్య–జ్ఞానవేల్ కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుందనే వార్తలు వినిపించినప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌ను హోంబలే ఫిలింస్ నిర్మించనుండటం మాత్రం అభిమానులకు ఊహించని సర్‌ప్రైజ్‌గా మారింది. భారీ నిర్మాణ విలువలకు పేరుగాంచిన ఈ సంస్థతో సూర్య తొలిసారి చేతులు కలపడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఈ సందర్భంగా హోంబలే ఫిలింస్ విడుదల చేసిన అధికారిక ప్రకటన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫ్రేమ్ బై ఫ్రేమ్, సినిమా బై సినిమా, పోరాటం బై పోరాటం తనకంటూ ఓ సామ్రాజ్యాన్ని నిర్మించుకున్న నటుడు. నిజాయితీతో కూడిన పాత్రలు, జీవితాలను ప్రతిబింబించే కథలు, ధైర్యం మరియు నమ్మకంతో సాగిన మూడు దశాబ్దాల అద్భుత ప్రయాణం. ఈ తరం అత్యంత సాహసోపేతమైన నటుడు ఇప్పుడు తన కెరీర్‌లోనే అతిపెద్ద వేదికపైకి అడుగుపెడుతున్నారు" అంటూ సూర్య సినీ ప్రయాణాన్ని సంస్థ కొనియాడింది.ఇక ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు టెక్నికల్ టీమ్ కూడా భారీగానే సిద్ధమైంది. విజయ్ కిరగందూర్, చలువే గౌడ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సూర్య సరసన కాయదు లోహర్ హీరోయిన్‌గా నటించనున్నారు. సంగీత దర్శకుడిగా సాయి అభ్యంకర్ పనిచేస్తుండగా, ఎస్.ఆర్. కతీర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వహించనున్నారు. ఎడిటింగ్ బాధ్యతలను ఫిలోమిన్ రాజ్ చేపట్టనున్నారు. సామాజిక అంశాలను బలంగా చెప్పే దర్శకుడిగా గుర్తింపు పొందిన టి.జె. జ్ఞానవేల్, నటనకు కొత్త నిర్వచనం చెప్పే సూర్య, భారీ నిర్మాణ విలువలకు పేరుగాంచిన హోంబలే ఫిలింస్ కలయికలో వస్తున్న ఈ చిత్రం పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్, కథాంశం, షూటింగ్ షెడ్యూల్ తదితర వివరాలను మేకర్స్ త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ప్రస్తుతం సూర్య కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లలో ఇది ఒకటిగా మారింది.




# వైజాగ్ వేదికగా 'లెనిన్' ట్రైలర్ విడుదల .. భారీ ఈవెంట్‌కు రంగం సిద్ధం

అక్కినేని అఖిల్ అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మాస్ కంబ్యాక్ మూవీ 'లెనిన్' ఇప్పుడు ప్రమోషన్స్‌లో వేగం పెంచింది. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరు తెరకెక్కిస్తున్న ఈ మాస్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే మంచి అంచనాలు నెలకొనగా, తాజాగా ట్రైలర్ లాంచ్‌కు సంబంధించిన అప్‌డేట్ సినిమాపై మరింత హైప్‌ను పెంచుతోంది. చిత్ర బృందం 'లెనిన్' థియేట్రికల్ ట్రైలర్‌ను జూన్ 30న విశాఖపట్నంలో గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించింది. సాయంత్రం 4 గంటలకు నగరంలోని ప్రముఖ శరత్ థియేటర్‌లో ఈ ఈవెంట్ జరగనుంది. ట్రైలర్ లాంచ్ కోసం ఇప్పటికే భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అఖిల్ అభిమానులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం కనిపిస్తోంది. ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పోస్టర్‌లో అఖిల్ పూర్తిస్థాయి రస్టిక్ లుక్‌లో సైకిల్ తొక్కుతూ కనిపించడం అభిమానులను ఆకట్టుకుంటోంది. డస్ట్‌తో నిండిన గ్రామీణ వాతావరణంలో ఊరమాస్ అవతార్‌లో దర్శనమిచ్చిన అఖిల్, తన కెరీర్‌లో ఇప్పటివరకు కనిపించని కొత్త గెటప్‌లో కనిపిస్తున్నారు. 'ఏజెంట్' తర్వాత అఖిల్ నుంచి వస్తున్న ఈ సినిమా ఆయన కెరీర్‌కు కీలకంగా మారనుంది. చాలా కాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్న అఖిల్, ఈసారి పూర్తిస్థాయి మాస్ యాక్షన్ కథను ఎంచుకోవడం విశేషం. గ్రామీణ నేపథ్యం, ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో రూపొందుతున్న ఈ చిత్రం అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ చిత్రంలో అఖిల్ సరసన యువ నటి భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. వీరిద్దరి కెమిస్ట్రీ కూడా సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మనం ఎంటర్‌ప్రైజెస్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగవంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాటలపై మంచి అంచనాలు నెలకొన్నాయి. జూలై 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'లెనిన్' చిత్రం అఖిల్ కెరీర్‌లో అత్యంత కీలకమైన సినిమాగా భావిస్తున్నారు. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై అంచనాలు మరింత పెరిగే అవకాశం ఉందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# 'చంద్రప్పన్' సినిమా ట్రైలర్ లాంచ్



డా.పి.యష్మన్, సోనాలీ హీరో హీరోయిన్లుగా చేసిన సినిమా 'చంద్రప్పన్'. యష్మన్ హీరోగా నటించడంతో పాటు స్టోరీ, స్క్రీన్ ప్లే, డైలాగ్స్, లిరిక్స్, డైరెక్షన్ చేస్తున్నారు. జూలై 24న ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ క్రమంలోనే తాజాగా ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో నిర్వహించారు. దర్శకుడు వి. సముద్ర, నిర్మాత కేఎల్ దామోదర ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హీరో, డైరెక్టర్ యష్మన్ మాట్లాడుతూ..మేం చాలా జాగ్రత్తగా మంచి కంటెంట్‌తో ప్రేక్షకుల అభిరుచికి తగినట్లు మూవీ చేశాం. చాలా మంచి కాస్టింగ్ ఉంది. వాళ్లంతా డైరెక్టర్‌గా నేను ఎలా చెబితే అలా ఫెర్ఫార్మెన్ ఇచ్చారు. మా మూవీ అన్ని వర్గాల ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటుందని నమ్ముతున్నాం. ట్రైలర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నాం. జూలై 24న రిలీజ్ అవుతున్న మా సినిమాను కూడా ఇలాగే సపోర్ట్ చేయండి అని అన్నారు.




# 'ఈ నగరానికి ఏమైంది' మళ్లీ వస్తోంది.. సీక్వెల్‌కి రిలీజ్ డేట్ ఫిక్స్

యువ దర్శకుడు తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన కల్ట్ కామెడీ ఎంటర్‌టైనర్ 'ఈ నగరానికి ఏమైంది' తెలుగు ప్రేక్షకుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సంగతి తెలిసిందే. 2018లో విడుదలైన ఈ సినిమా మొదట థియేటర్లలో సాధారణ విజయాన్ని అందుకున్నప్పటికీ, తర్వాత ఓటీటీ మరియు టెలివిజన్ వేదికల ద్వారా విపరీతమైన క్రేజ్ సంపాదించింది. ముఖ్యంగా యువతలో ఈ సినిమాకు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది.ఇప్పుడు ఆ కల్ట్ క్లాసిక్‌కు సీక్వెల్‌గా 'ఈ నగరానికి ఏమైంది రిపీట్' ప్రేక్షకుల ముందుకు రానుంది. సోమవారం చిత్ర బృందం అధికారికంగా సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. ఈ చిత్రాన్ని నవంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు.మొదటి భాగంలో నలుగురు స్నేహితుల మధ్య జరిగే సరదా ప్రయాణం, వారి జీవితాల్లోని ఎమోషన్స్, ఫన్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఇప్పుడు సీక్వెల్‌లో కూడా అదే ఫ్రెండ్‌షిప్ బాండింగ్‌ను మరింత కొత్త కోణంలో చూపించబోతున్నట్లు సమాచారం.ఈసారి కథ ఎలాంటి నేపథ్యంతో సాగనుంది? పాత పాత్రలు మళ్లీ కనిపిస్తాయా? కొత్త పాత్రలు ఎవరెవరు? అనే అంశాలపై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. మొదటి భాగంలో నటించిన విశ్వక్ సేన్, సుశాంత్ రెడ్డి, అభినవ్ గోమటం, వెంకటేశ్ కాకుమాను తమ అద్భుత నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ముఖ్యంగా వారి కామెడీ టైమింగ్, స్నేహితుల మధ్య సంభాషణలు ఇప్పటికీ సోషల్ మీడియాలో వైరల్ అవుతూనే ఉంటాయి.సీక్వెల్‌లో కూడా ఈ ప్రధాన నటీనటులు కొనసాగనున్నట్లు తెలుస్తోంది. తాజాగా విడుదలైన వీడియోలో నలుగురు హీరోలు విశ్వక్ సేన్, సాయినాథ్ మాగంటి, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను ఓ కార్ లో ముస్తఫా.. సాంగ్ పెట్టుకొని వెళ్తున్నట్టు కనిపించింది. ఈ సారి గోవా నుంచి థాయిలాండ్ కి వెళ్లే ట్రిప్ తో కథ ఉంటుందని అర్ధమవుతుంది. "గ్యాంగ్ ఈజ్ బ్యాక్" అనే భావనను కలిగించేలా రూపొందించిన ఈ వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని మరింత పెంచింది.

# అయ్యప్ప భక్తులకు పునకాలు తెప్పించే పాట




గత కొన్నాళ్లుగా వరస సినిమాలు చేస్తున్నప్పటికీ సక్సెస్ అందుకోలేకపోతున్న హీరో రవితేజ.. ప్రస్తుతం 'ఇరుముడి' అనే మూవీ చేస్తున్నాడు. అయ్యప్ప స్వామి బ్యాక్‌డ్రాప్‌లో తండ్రి–కూతురు సెంటిమెంటే దీని స్టోరీ. ఆగస్టు 21న థియేటర్లలో రిలీజ్ కానుందని కొన్నిరోజులు క్రితమే ప్రకటించారు. ఇప్పుడు 'ఇరుముడి కట్టు' అంటూ సాగే తొలి పాటని విడుదల చేసి ప్రమోషన్స్ మొదలుపెట్టారు. 'ఇరుముడి కట్టు' పాట గురించి అయ్యప్ప భక్తులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే సదరు గీతం నుంచి లిరిక్స్ తీసుకున్నప్పటికీ ట్యూన్ మాత్రం చాలావరకు మార్చేశారు. 'స్వామియే అయ్యప్పో.. అయ్యప్పో స్వామియే' అనే లిరిక్స్, ట్యూన్ మాత్రం అలానే ఉంచేశారు. అయినా సరే ఈ గీతం వినడానికి బాగుంది. ప్రియా భవానీ శంకర్ హీరోయిన్ కాగా శివ నిర్వాణ దర్శకుడు. జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతమందిస్తున్నారు

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223